క్లుప్తంగా

ఘనంగా సారె ఊరేగింపు



కల్యాణ సారె ఊరేగిస్తున్న భక్తులు

ఎస్.రాయవరం : తిమ్మాపురం గ్రామంలో శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో కార్తీకమాస వారోత్సవాల్లో భాగంగా సారె ఊరేగింపు కార్యక్రమం గురువారం ఘనంగా నిర్వహించారు. ప్రతి ఏడాది స్వామివారికి వారోత్సవాల్లో వార్షిక కల్యాణం నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. రాత్రికి స్వామి వారి కల్యాణం వైభవంగా నిర్వహించారు.

రైతులు అప్రమత్తంగా ఉండాలి



తిమ్మరాజుపేటలో కోసిన వరిపైరును పరిశీలిస్తున్న వీఏఏ శ్వేతమీనన్

మునగపాక: రానున్న ఆయిదు రోజుల్లోగా వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున రైతులు అప్రమత్తంగా ఉండాలని తిమ్మరాజుపేట వీఏఏ శ్వేతా మీనన్ కోరారు. మండలంలోని తిమ్మరాజుపేటలో వరి పంటలను ఆమె పరిశీలించారు.ఇప్పటికే కోతలు చేసిన వరిపైరును గుర్తించి రైతులకు సూచనలు చేశారు. వరి కోతలను కొద్ది రోజులు వాయిదా వేసుకోవాలని , ఇప్పటికే వరి కోతలు చేపట్టిన రైతులు వాటిని సంరక్షించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు.

లింగ వివక్ష విడనాడాలి



నాగులాపల్లిలో ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

మునగపాక: లింగ వివక్షకు వ్యతిరేకంగా నాగులాపల్లిలో గురువారం ర్యాలీ నిర్వహించారు. జాతీయ స్థాయి అవగాహన కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో వెలుగు ఏపీఎం కొండమ్మ మాట్లాడుతూ మహిళలపై జరుగుతున్న దాడులను ఖండించాలని, బాల్య వివాహాలను నిరోధించాలని కోరారు. వైద్యాధికారి విమలగిరి మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన తరువాతే మహిళలకు వివాహం చేయాలన్నారు. మహిళలు పోషక విలువలతో కూడిన ఆహారాన్ని తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో డ్వాక్రా మహిళలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

రేపు గణపర్తిలో గౌరీ పరమేశ్వరుల ఉత్సవం



ఉత్సవ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు బొడ్డేడ ప్రసాద్

మునగపాక : ఈనెల 2న మండలంలోని గణపర్తిలో జరగనున్న గౌరీ పరమేశ్వరుల ఉత్సవాన్ని విజయవంతం చేయాలని వైఎస్సార్‌సీపీ అనకాపల్లి జిల్లా అధ్యక్షుడు బొడ్డేడ ప్రసాద్ కోరారు. గురువారం మునగపాకలో ఆయన ఉత్సవ పోస్టర్‌ను ఆవిష్కరించారు. రాజకీయాలకు అతీతంగా ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించాలన్నారు. కమిటీ సభ్యులు చదరం అప్పలనాయుడు, కాండ్రేగుల సీతారామ్, మడగల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

డేటా దొంగలతో జాగ్రత్త

మునగపాక : అనధికారికంగా ఇతరులెవరైనా ఇంటికి వచ్చి ఆధార్, రేషన్‌కార్డుల జెరాక్సులను అడిగితే ఇవ్వరాదని బీజేపీ జాతీయ కౌన్సిల్ మాజీ సభ్యులు డాక్టర్ బద్దం సూర్యనారాయణ ఒక ప్రకటనలో కోరారు. ఎన్నికలు సమీపిస్తున్న వేళ కొంతమంది ఇళ్లకు వచ్చి మనకు సంబంధించిన డేటాను అడుగుతున్నారని, అలాగే ఫోన్ నంబరుకు ఓటీపీ వస్తుందని చెప్పమని అడుగుతుంటారని అటువంటి వారిని ప్రోత్సహించరాదన్నారు. మనకు తెలియకుండానే మన సమాచారాన్ని చోరీ చేసేందుకు కొంతమంది కుతంత్రాలకు పాల్పడుతున్నారని అటువంటి వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని సూర్యనారాయణ కోరారు.



"జాతీయ రహదారి నుంచి వేంపాడు మీదుగా తారు రోడ్డు నిర్మించారు. జగనన్న ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మారు మూల గ్రామాలకు పక్కా రోడ్డు సదుపాయం కల్పించడంతో రాకపోకలకు ఇబ్బంది తప్పింది. గతంలో ఈ రోడ్ల మీదుగా రాకపోకలు సాగించాలంటే నరకం చూసే వాళ్లం. ఇప్పుడా పరిస్థితి లేదు.

-ఎ.సురేష్‌రాజు,వేంపాడు



నక్కపల్లి నుంచి రాజయ్యపేట రావాలంటే నరకం అనుభవించే వాళ్లం. గ్రామంలో నివసించేవారంతా మత్స్యకారులే కావడంతో చేపలను విక్రయించేందుకు ఇతర ప్రాంతాలకు వెళ్లేందుకు చాలా ఇబ్బంది పడేవాళ్లం. రోడ్డు ఎక్కడికక్కడ గోతులు పడి పూర్తిగా శిథిలమయింది. వర్షాకాలం వస్తే గోతుల్లో నీరు చేరడం వల్ల పలుమార్లు ప్రమాదాల బారిన పడ్డాం. చీకటిపడితే ఆటోలు కూడా తిరిగేవికావు. జగనన్న ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సుమారు 8 కిలోమీటర్ల మేర పక్కా తారు రోడ్డు నిర్మించారు.

-యజ్జల అప్పలరాజు, రాజయ్యపేట"

గ్రామీణ రోడ్లకు మహర్దశ



నక్కపల్లినుంచి ఉపమాక మీదుగా వేసిన రోడ్డు



- రూ. కోట్ల వ్యయంతో తారు రోడ్ల నిర్మాణం
- గ్రామీణుల రాకపోకలకు తీరిన కష్టాలు

నక్కపల్లి: ఏళ్ల తరబడి మరమ్మత్తులకు నోచుకోని గ్రామీణ రోడ్లకు మహర్దశ వచ్చింది. సరైన రోడ్డు సదుపాయం లేక ఇబ్బందులు పడుతున్న ప్రజానీకానికి జగనన్న ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కొత్త రోడ్లు నిర్మాణం, పాడయిన రోడ్లను ప్రత్యేక మరమ్మతుల ప్యాకేజీ కింద రిపేర్లు చేయించడంతో పలు గ్రామీణ రహదారులు ఇప్పుడు అద్దంలా మెరుస్తున్నాయి, పాయకరావుపేట నియోజకవర్గంలో 12 రోడ్లకు 52 కిలోమీటర్లకు రూ.12.08 కోట్లు విడుదల చేయడంతో ఈ నిధులతో రోడ్ల రూపు రేఖలు మార్చేశారు. మొత్తం పనుల్లో ఇప్పటి వరకు 19 రోడ్లు పూర్తి చేసి 115 కిలోమీటర్ల రహదారిని బాగు చేయించడం జరిగింది.

మరమ్మతులకు నిధులు

ప్రత్యేక మరమ్మతుల కింద ప్రభుత్వం రూ.12.08 కోట్లు విడుదల చేసింది. శిథిలావస్థకు చేరిన రోడ్లకు ప్రత్యేక మరమ్మతులు చేయించింది. నక్కపల్లి మండలంలో 2020–21 ఆర్థిక సంవత్సరంలో రూ.5 కోట్లు ప్రత్యేక మరమ్మతుల కోసం కేటాయించడంతో పాడయిన రోడ్లను రహదారులు భవనాల శాఖ బాగు చేయించడం, కొత్త రోడ్లు నిర్మించడం వంటి పనులు చేపట్టింది.



వేంపాడునుంచి అమలాపురం పాటిమీద రోడ్డు

రహదారి పనులు ఇలా...

ఎస్.రాయవరం మండలం చినగుమ్ములూరు నుంచి పెట్టుగోళ్లపల్లి మీదుగా బోదిగల్లం వరకు రూ. 1.50 కోట్లతో 7.5 కిలోమీటర్ల రోడ్డుకు మరమ్మతులు చేపట్టారు. దీనివల్ల సుమారు 6 గ్రామాల వారికి ప్రయోజనం కలిగింది. నక్కపల్లి మండలం

వలో రూ.30 లక్షలతో జాతీయ రహదారి నుంచి బంగారయ్యపేట వెళ్లే రోడ్డు వేంపాడు వరకు కొత్తరోడ్డు, 1.5 కిలోమీటర్లు దూరం నిర్మించారు. రూ.1.60 కోట్లతో ఉపమాక మీదుగా రాజయ్యపేట అమలాపురాన్ని కలుపుతూ 9.5 కిలోమీటర్ల రోడ్డుకు అక్కడక్కడ మరమ్మతులు కొన్ని చోట్ల కొత్త రోడ్డు నిర్మాణం పూర్తయింది. 7 కిలోమీటర్ల దూరం కలిగిన వేంపాడు నుంచి మూలపర మీదుగా పాటి మీద రోడ్డును రూ.1.50 కోట్లతో మరమ్మతులు చేపట్టారు. 20 గ్రామాలకు మేలు కలిగింది. పాయకరావుపేట మండలంలో మంగవరం నుంచి సత్యవరం మీదుగా గోపాలపట్నం వరకు 4 కిలోమీటర్ల రోడ్డుకు రూ.1.18 కోట్లు కేటాయించారు. పనులు పూర్తయ్యాయి. తుని ఆర్అండ్‌బి రోడ్డు నుంచి పాల్మన్‌పేట మీదుగా పాల్తేరు వరకు 2.8 కిలోమీటర్ల రోడ్డు మరమ్మతులకు రూ.60 లక్షలు మంజూరైంది. శ్రీరాంపురం నుంచి కుమారపురం వరకు 6.2 కిలోమీటర్ల రోడ్డు మరమ్మతులకు కోటిరూపాయలు

12 రోడ్లు 52 కి.మీ.	రూ.12.08 కోట్లు
మరమ్మతులు	115 కి.మీ

కేటాయించారు. అడ్డురోడ్డు నుంచి కోటవురట్ల వెళ్లే రోడ్డు 11 కిలోమీటర్ల మేర మరమ్మతులకు ప్రభుత్వం రూ.9 కోట్లు విడుదల చేసింది. రెండు దశాబ్దాలుగా పాయకరావుపేట మెయిన్‌రోడ్డు పూర్తిగా శిథిలమయింది. వుడా నుంచి రూ.3 కోట్లు కేటాయించి 3 కిలోమీటర్ల మేర కొత్త రోడ్డు నిర్మించారు. దీంతో దశాబ్దాలుగా జంటనగరాల ప్రజలు పడుతున్న రహదారి కష్టాలు తీరిపోయాయి. ఇక గ్రామాల్లో గడప గడపకు ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా రూ.16 కోట్లు కేటాయించడంతో వీధుల్లో సీసీ రోడ్లను నిర్మించారు.

సీఎం జగన్‌తోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం



మెలిపాకలో ప్రభుత్వ పథకాల డిస్‌ప్లేను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే రమణమూర్తిరాజు



పాతవీధిలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్ రమాకుమారి



తిమ్మరాజుపేటలో ప్రభుత్వ పథకాలపై ఇంటింటా ప్రచారం చేస్తున్న దృశ్యం

మునగపాక : రానున్న సార్వత్రిక ఎన్నికల్లో జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి సీఎంగా చేసుకోవాల్సిన అవసరం ఉందని యలమంచిలి ఎమ్మెల్యే యు.వి. రమణమూర్తిరాజు(కన్నబాబు) అన్నారు. మెలిపాకలో గురువారం మధ్యాహ్నం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో భాగంగా ఆయన ప్రభుత్వ పథకాల లబ్ధికి సంబంధించిన డిస్‌ప్లేను ఆయన ఆవిష్కరించారు. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంతో పాటు వచ్చే ఏడాది జనవరి నుంచి పింఛన్‌ను రూ.3వేలు అందజేస్తామన్నారు. మోసపూరిత హామీలు ఇస్తూ ప్రజలను మోసం చేస్తున్న చంద్రబాబుకు తగిన గుణపాఠం చెప్పాలన్నారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఆడారి అచ్చియ్యనాయుడు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ విజయభాస్కరరాజు, ఎంపీపీ జయలక్ష్మి, జెడ్పీటీసీ పెంటకోట స్వామి సత్యనారాయణ, వైస్ ఎంపీపీ బోజా లక్ష్మి శ్రీనివాసరావు, సచివాలయాల మండల కన్వీనర్ గణేష్, సచివాలయ కన్వీనర్లు రామరాజు, అప్పారావు, పీఏసీఎస్ పర్సన్ ఇన్‌చార్జి రామ్మోహనరావు, యువజన విభాగం మండల అధ్యక్షుడు వినోద్, దళిత విభాగం మండల అధ్యక్షుడు మందా రాము, పార్టీ నాయకుడు చదరం అప్పలనాయుడు పాల్గొన్నారు. అనంతరం గ్రామ కూడలిలో వైఎస్సార్‌సీపీ జెండాను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈ నెల 2న గణపర్తిలో జరగనున్న గౌరీ పరమేశ్వరుల మహోత్సవాన్ని విజయవంతం చేయాలని కోరుతూ పోస్టర్‌ను ఆవిష్కరించారు.

మునగపాక : అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందుతాయని తిమ్మరాజుపేట ఉప సర్పంచ్, వైఎస్సార్‌సీపీ మండల బీసీ సెల్ అధ్యక్షులు కాండ్రేగుల జగన్ పేర్కొన్నారు. వై నీడ్స్ ఏపీ జగన్ కార్యక్రమంలో భాగంగా ఆయన వలంటీర్లు, గృహ సారథులు, సచివాలయ కన్వీనర్లతో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఇచ్చిన హామీలను అమలు చేస్తూ అందరి మన్ననలు అందుకుంటున్న సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి గెలిపించుకోవాలన్నారు.

గోకివాడలో ఇంటింటి ప్రచారం

రాంబిల్లి : గోకివాడ గ్రామంలో గురువారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో భాగంగా దిమిలి పీఏసీఎస్ చైర్‌పర్సన్ సిరసపల్లి రామారావు, సచివాలయ కన్వీనర్ ద్వారపురెడ్డి గోవిందరావు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. జగనన్న చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించి మరోసారి జగనన్నను ఆశీర్వదించాలని కోరారు.

నేడు నాగులాపల్లిలో వై ఏపీ నీడ్స్ జగన్

మునగపాక : నాగులాపల్లి సచివాలయం-1 పరిధిలో శుక్రవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం జరుగుతుందని ఎంపీడీవో ఎం.మన్మథరావు ఒక ప్రకటనలో తెలిపారు. మధ్యాహ్నం 3గంటలకు సంక్షేమ పథకాల లబ్ధికి సంబంధించిన ఫ్లెక్సీని ఆవిష్కరించడంతో పాటు పథకాలపై అవగాహన కల్పిస్తారన్నారు.



గోకివాడలో జగనన్న సంక్షేమ పథకాలను ప్రచారం చేస్తున్న రామారావు, గోవిందరావు

పాతవీధిలో వై ఏపీ నీడ్స్ జగన్

యలమంచిలి : వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందాయని మున్సిపల్ చైర్‌పర్సన్ పిళ్లా రమాకుమారి అన్నారు. గురువారం యలమంచిలి మున్సిపాలిటీ పాత వీధి సచివాలయం పరిధిలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో సంక్షేమ పథకాల డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరించారు. జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో నూటికి నూరు శాతం పేదలందరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని తెలిపారు. పాత వీధిలో అందరికీ సంక్షేమ పథకాలు వచ్చాయని ఇంకా ఎవరైనా అర్హత కలిగిన వారు ఉంటే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మంచి చేసిన జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వానికి రానున్న ఎన్నికల్లో మళ్లీ పట్టం కట్టాలన్నారు. ఈ సందర్భంగా పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. పట్టణ వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు యర్రయ్యదొర, మున్సిపల్ కమిషనర్ కొండలరావు, కొక్కిరాపల్లి పీఏసీఎస్ అధ్యక్షుడు కొండబాబు, కౌన్సిలర్లు కుమార్, సత్తిబాబు, శ్రీను పాల్గొన్నారు.

అచ్యుతాపురం(అనకాపల్లి): అచ్యుతాపురం మండలంలోని ఇరువాడలో గురువారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు.ఈ మేరకు గ్రామంలోని ప్రధాన కూడలి వద్ద వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ నర్మాల కుమార్, మండల పార్టీ నాయకులు దేశంశెట్టి శంకర్‌రావు, కోన లచ్చన్నాయుడు, విజయ్, ఇరువాడ సర్పంచ్ సతీశ్, పల్లె శేషగిరిరావు, లాలం శ్రీను పాల్గొన్నారు.

తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం

- ఎంపీపీ బోదెపు గోవింద్
- రూ.7.లక్షలతో లైనుకొత్తూరులో తాగునీటి పనులు

యలమంచిలి : రాష్ట్ర ప్రభుత్వం ప్రతి గ్రామంలో తాగునీటి సమస్య శాశ్వత పరిష్కారానికి లక్షలాది రూపాయలు వెచ్చించి రక్షిత మంచి నీటిని అందిస్తుందని ఎంపీపీ బోదెపు గోవింద్ అన్నారు. ఆయన గురువారం యలమంచిలి మండలం లైనుకొత్తూరు గ్రామంలో రూ.7లక్షలతో ఇంటింటికీ కుళాయి పనుల్లో భాగంగా నూతనంగా నిర్మిస్తున్న వాటర్ ట్యాంక్‌కు భూమి పూజ చేశారు. జల్‌జీవన్ మిషన్ ద్వారా కొన్ని గ్రామాల్లో ఇప్పటికే ఇంటింటికీ కుళాయిల ద్వారా తాగునీరు అందుతోందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు కొల్లి త్రినాథ్, నాయకులు మర్రి రాజుబాబు, పైల శ్రీను, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ మానస పాల్గొన్నారు.

అంగన్‌వాడీలతో సమావేశం

యలమంచిలి : రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడీల్లో అమలు చేస్తున్న పథకాలు, పోషకాహారం ప్రతి ఒక్కరికీ సక్రమంగా అందేలా చూడాలని ఎంపీపీ బోదెపు గోవింద్ అన్నారు. గురువారం యలమంచిలిలో అంగన్‌వాడీ కార్యకర్తలతో ఆయన సమావేశం నిర్వహించారు. మండలంలో అన్ని గ్రామాల్లో నాడు–నేడు పథకం ద్వారా ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాలను అభివృద్ధి చేసిందన్నారు. కేంద్రాల్లో విద్యార్థుల శాతాన్ని పెంచాలని, ప్రభుత్వం లబ్ధిదారులకు అందిస్తున్న సంక్షేమం గురించి అవగాహన కల్పించాలని సూచించారు. సీడీపీవో ఇందిరాదేవి, ఎంఈవో అరుణ్, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.



లైనుకొత్తూరు గ్రామంలో జల్ జీవన్ మిషన్ పనులు ప్రారంభిస్తున్న ఎంపీపీ బోదెపు గోవింద్

సీం జగన్‌తోనే రాష్ట్రానికి బంగారు భవిత

కోటవురట్ల: చిన్నారులకు బంగారు భవిష్యత్‌ను ఇస్తున్నందుకే మళ్లీ ఏపీకి జగనే కావాలని మాజీ ఎమ్మెల్సీ డి.వి.సూర్యనారాయణరాజు అన్నారు. చినబొడ్డేపల్లిలో సర్పంచ్ పైల శివరామ్ ఆధ్వర్యంలో ఏపీకి జగనే ఎందుకు కావాలంటే.. కార్యక్రమం గురువారం నిర్వహించారు. సంక్షేమ లబ్ధిని వివరించే ఫ్లెక్సీ, మా నమ్మకం నువ్వే జగన్ జెండాను మాజీ ఎమ్మెల్సీ ఆవిష్కరించారు. ఇంటింటికి వెళ్లి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని, వారికి కలిగిన లబ్ధిని వివరించారు. మాజీ ఎమ్మెల్సీ మాట్లాడుతూ గతంలో ఎన్నో ప్రభుత్వాలు వచ్చాయి, కానీ ఇంతలా ఏ సీఎం కూడా సంక్షేమాన్ని అందించలేదన్నారు. గత టీడీపీ ప్రభుత్వంలో జరిగిన అక్రమాలు, మోసాలను గుర్తుకు తెచ్చుకోవాలన్నారు. మహిళల ఆర్థిక స్వావలంబన, చిన్నారుల భవిష్యత్, రైతుల బాగోగుల కోసం మరోసారి ఆంధ్రప్రదేశ్‌కు జగనే సీఎంగా కావాలన్నారు. వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు శ్రీనివాసరావు, ఎంపీడీవో కాశీవిశ్వనాథరావు, మాజీ సర్పంచ్ పైల సత్యనారాయణ, వైఎస్సార్‌సీపీ నాయకులు సత్తిబాబు, అవుగడ్డి దుర్గారాజీవ్ పాల్గొన్నారు.



చినబొడ్డేపల్లిలో సంక్షేమ ఫ్లెక్సీని ఆవిష్కరిస్తున్న మాజీ ఎమ్మెల్సీ సూర్యనారాయణరాజు

ఓటడిగే హక్కు వైఎస్సార్‌సీపీకే ఉంది



జానకయ్యపేటలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు



పాయకరావుపేటలో సంక్షేమ డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరిస్తున్న చిక్కాల రామారావు



లింగరాజుపాలెంలో సంక్షేమ పథకాల ఫ్లెక్సీని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే గొల్ల బాబూరావు

ఎస్.రాయవరం : గ్రామాల్లో అన్ని వర్గాల వారిని ఓటు అడిగే హక్కు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకే ఉందని పాయకరావుపేట ఎమ్మెల్యే అన్నారు. లింగరాజుపాలెం గ్రామంలో ఏపీకి జగన్ ఎందుకు కావాలంటే... కార్యక్రమం గురువారం నిర్వహించారు. ముందుగా మహానేత వై.ఎస్. రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళుల అర్పించారు. గ్రామంలో పార్టీ జెండా ఆవిష్కరించి కార్యక్రమంలో పాల్గొన్నారు. వైఎస్సార్ సీపీ అధికారంలోనికి వచ్చిన తరువాత అర్హులైనవారికి సంక్షేమ పథకాలు అందించిన వివరాలతో ఫ్లెక్సీని ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సమావేశంలో ఎమ్మెల్యే ప్రసంగిస్తూ అర్హులై ఉన్నవారికి ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు నేరుగా లబ్ధిదారు ఇంటికి వెళ్లి వివరాలు తీసుకుని దరఖాస్తు చేసి అందించే ప్రక్రియ గతంలో ఏ ప్రభుత్వమూ చేయలేకపోయిందన్నారు. పార్టీ చూడకుండా వలంటీర్‌లు సేవలందించారన్నారు. ఎంపీడీవో రామచంద్రమూర్తి, నాయకులు శ్రీపతిరాజు, సందీప్, బాబి, నీలేంద్రరావు,రామకృష్ణ, బాబ్జి,మైలారు శ్రీనివాసరావు, కనకారావు పాల్గొన్నారు.

పాయకరావుపేట : రాష్ట్రంలో బడుగు, బలహీన వర్గాలకు, అర్హులకు సంక్షేమ పథకాలు అందాలన్నదే ధ్యేయంగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు చిక్కాల రామారావు అన్నారు. ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే.. అనే కార్యక్రమాన్ని పట్టణంలో గల రెండవ సచివాలయంలో నిర్వహించారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే రానున్న ఎన్నికల్లో కూడా జగన్‌మోహన్‌రెడ్డినే ఎన్నుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వం రూ. 23.25 కోట్లతో సచివాలయ పరిధిలో అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి వివరాలతో డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరించారు. పార్టీ జిల్లా ప్రచార విభాగం అధ్యక్షుడు సాయిబాబా, జెడ్పీటీసీ సూరిబాబు, ఉపసర్పంచ్ జగతా భవానీ శ్రీనివాస్, పంచాయితీ సభ్యులు జగతా భారతి శ్రీనివాస్, మాసాహేబుపేట, కేశవరం సర్పంచ్‌లు గెద్దమూరి నీలవేణి శ్రీనివాస్, మేడిశెట్టి రామగోవిందు, పీఏసీఎస్ చైర్మన్ దేవవరపు రాజేష్ ఖన్నా, పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్, జేసీఎస్ శ్రీను,ఎంఎల్‌ఓ కృష్ణ పాల్గొన్నారు.

జగనన్న సీఎం కావడం చారిత్రక అవసరం

నక్కపల్లి : జగనన్న మళ్లీ సీఎం కావడం చారిత్రక అవసరమని మండల పార్టీ అధ్యక్షుడు శీరం నర్సింహమూర్తి అన్నారు. గురువారం ఆయన జానకయ్యపేటలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో పాల్గొన్నారు. జగనన్న ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాల వల్ల గ్రామంలో ఎంతమేర లబ్ధి కలిగిందనే వివరాలతో కూడిన ఫ్లెక్సీని ఆవిష్కరించారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి కార్యకర్తలు గర్వంగా తలెత్తుకు తిరిగేలా పథకాలు అమలు చేసి ప్రజల మన్ననలు చూరగొన్నారన్నారు. టీడీపీ అధికారంలోకి వస్తే ఈ పథకాలన్నీ రద్దు చేస్తారని అన్నారు. సర్పంచ్‌లు ముసలయ్య, నాగ అప్పలరాజు, ఎంపీటీసీలు చంద్రరావు, నాయకులు నూకరాజు, సత్తిబాబు, ఎరిపల్లి నాగేశు, బాబూరావు పాల్గొన్నారు.

పోటీ పరీక్షలకు విద్యార్థులను సిద్ధం చేయాలి..

కోటవురట్ల: పోటీ పరీక్షలను సమర్థవంతంగా ఎదుర్కొనేలా విద్యార్థులను తీర్చిదిద్దాలని డాక్టరు బంగారయ్య సూచించారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలను డాక్టరు బంగారయ్య గురువారం సందర్శించారు. విద్యార్థులతో మాట్లాడి వారి సామర్థ్యాలు, మానసిక దృఢత్వాన్ని పరీక్షించారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులను నీట్, ఐఐటీ వంటి పోటీ పరీక్షలకు సిద్ధం చేయాలన్నారు. విద్యార్థుల్లో ఒత్తిడిని తగ్గించి, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేందుకు తాను అవగాహన కార్యక్రమాలు చేపడతానని, అందుకు కళాశాల సిబ్బంది సహకరించాలని కోరారు.

పబ్లిక్ నోటీసు

నా క్లయింట్ నున్నా గౌరీ రత్నం W/o. శ్రీనివాసరావు R/o. అద్దాల వీధి, నక్కపల్లి, అనకాపల్లి జిల్లా, నక్కపల్లి సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం నుండి ఆమె ఇంటికి ఆటోలో వెళుతుండగా ఆమె ఇంటికి చేరుకునేసరికి ఆమె హ్యాండ్ బ్యాగ్ పోయిందని గమనించారు. అందులో రిజిస్టర్ సేల్-డీడ్ నెం. 2098/2008 (లింక్ డాక్యుమెంట్) సెట్టి శంకర్ మరియు ఇతరుల పేరున డాక్యుమెంట్ కూడా ఉన్నది. ఈ మేరకు నక్కపల్లి స్టేషన్ హౌస్ అధికారిగారికి నెం. MLD012300375683 ద్వారా ఫిర్యాదు చేయగా, సోదా వగైరా అన్ని ప్రయత్నాలు జరిగించి తుదకు దొరకలేదని తెలియచేసినారు. పైన పేర్కొనబడిన పరిస్థితుల దృష్ట్యా సదరు పత్రం దొరికినచో, దిగువ పేర్కొన్న చిరునామాకు తెలియజేయగలరని నా క్లయింట్ వినమ్రంగా ప్రజలను అభ్యర్థిస్తున్నారు.

ఎస్ సుబ్రహ్మణ్యం, B.Sc.,B.L.,
న్యాయవాది,
కోర్టు పేట, యలమంచిలి-531 055,
అనకాపల్లి జిల్లా, సెల్ : 9705144641

గురజాడకు ఘన నివాళులు

అచ్యుతాపురం(అనకాపల్లి): అచ్యుతాపురం మండలంలోని మోసయ్యపేట(అచ్యుతాపురం) ఉన్నత పాఠశాలలో గురువారం గురజాడ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఐద్వా ఆధ్వర్యంలో నిర్వహించిన భాగంగా గురజాడ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. తెలుగు ఉపాధ్యాయురాలు రామలక్ష్మి, లక్ష్మి, సత్యవతి, వనజ, మానస పాల్గొన్నారు.

ఘనంగా గుమ్మడి అమ్మలు పండగ


రాంబిల్లి: కొత్తూరులో గురువారం గుమ్మడి అమ్మలు పేరంటాలు పండగను ఘనంగా నిర్వహించారు. జనసేన యలమంచిలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ సుందరపు విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో గుమ్మడి అమ్మలు పేరంటాలు ఉత్సవాలను నిర్వహిస్తున్నారు.

పెద ఉప్పలంలో నేడు..

ఎస్.రాయవరం : పెద ఉప్పలం గ్రామంలో శుక్రవారం ఏపీకి జగన్ ఎందుకు కావాలంటే... కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు ఎంపీడీవో రామచంద్రమూర్తి తెలిపారు. మధ్యాహ్నం 3 గంటలకు నిర్వహించే కార్యక్రమానికి అధికారులంతా హాజరవ్వాలన్నారు.

రోడ్డు భద్రత నియమాలు విధిగా పాటించాలి

యలమంచిలి : రోడ్డు భద్రతా నియమాలు ప్రతి ఒక్కరు విధిగా పాటించాలని యలమంచిలి సీఐ షేక్ గఫూర్, ఎస్ఐ ఈశ్వరరావు కోరారు. గురువారం యలమంచిలి పట్టణంలో పాత జాతీయ రహదారిపై విద్యార్థులతో రోడ్డు భద్రతపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. జాతీయ రహదారిపై ప్రయాణించే వాహనచోదకులను ఆపి వారికి రెడ్ రోజా ఇచ్చి రహదారి భద్రతపై సూచనలు అందజేశారు. సీఐ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ ధరించాలని, కార్లలో ప్రయాణించే వారు సీట్ బెల్ట్ తప్పనిసరిగా పెట్టుకోవాలని, వేగ నియంత్రణ పాటించాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడిపినా, వాహనాలపై అక్రమ మద్యం, గంజాయి వంటి నిషేధిత పదార్థాలు తరలించినా క్రిమినల్ చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. కార్యక్రమంలో పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు, ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.



రోడ్డు భద్రతపై అవగాహన ర్యాలీలో సీఐ షేక్ గఫూర్, ఎస్ఐ ఈశ్వరరావు